ప్రజాశక్తి
బుధవారం 1 జనవరి 2025 1
అనంతపురం శ్రీ సత్యసాయి








# న్యూతన శోభ

కాలగమనంలో మరో సంవత్సరం గడిచిపోయింది. 2024కు వీడ్కోలు పలికి 2025కు ప్రజలు స్వాగతం పలికారు. పాత చేదు జ్ఞాపకాలను పాఠాలుగా నేర్చుకుంటూ...కొత్త ఆశలు మొలకెత్తాయి. ఆకాంక్షలు ఊగిసలాడాయి. గతేడాది కష్టాలు ఒక జ్ఞాపకంగా వదిలేసి... ఆశల అడుగులు ఆగకుండా గుండెనిండుగా 2024కు ఉమ్మడి జిల్లా వాసులు స్వాగతం పలికారు. న్యూతనోత్సహంతో మంగళవారం అర్ధరాత్రి కొత్త ఏడాదికి ఉమ్మడి జిల్లా ప్రజలందరూ ఘనంగా స్వాగతం పలికారు.

మిగతా 3లో

## పింఛన్.. అందెన్..!


పింఛన్ లబ్ధిదారురాలితో మాట్లాడుతున్న మంత్రి కేశవ్

అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల వ్యాప్తంగా మంగళవారం వేకువజాము 6గంటల నుంచే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లను అందించారు. జనవరి 1వ తేదీ సెలవు రోజు కావడంతో ఒకరోజు ముందుగానే మంగళవారం నాడు పింఛన్లను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్ల బయోమెట్రిక్ తీసుకుని పింఛన్ నగదు రూ.4వేలను అందించారు. అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం రూపానాయక్ తండాలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మండలం అడదాకులపల్లి గ్రామం, పెనుకొండ పట్టణంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లను పంపిణీ చేశారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పాల్గొని పింఛన్లు అందించారు.



సంబరాలు చేసుకుంటున్న మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు

## నూతన సంవత్సర వేడుకలు

**ప్రజాశక్తి-అనంతపురం**

నగరంలోని సంఘమేశ్‌నగర్, గుత్తి రోడ్డులో ఉన్న మాంటిస్సోరి పాఠశాలల్లో మంగళవారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాలల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి కేక్ కోసి పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి మాధవి, ప్రిన్సిపాల్ పద్మావతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు ప్రజల్లో చైతన్యం రావాలి

**ప్రజాశక్తి-బొమ్మనహాల్**

ఎన్నికల ముందు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రజల్లో తీసుకురానున్నట్లు సిపిఎం నాయకులు తెలిపారు. మంగళవారం మండలంలోని గోవిందవాడ, ఉద్దేహాల్, బొమ్మనహాల్ గ్రామాల్లో సిపిఎం నాయకులు కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఓబులేసు మాట్లాడుతూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ముందుకు సాగారు. రాష్ట్రంలో అధికార పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పోరాటాలు చేయాలన్నారు. అంతేగాకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, నదులు అనుసంధానం చేయాలని, రాష్ట్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఇకపోతే అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## హద్దు మీరితే చర్యలు : సిఐ కౌలుట్లయ్య

**ప్రజాశక్తి-శింగనమల**



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎవరు హద్దు మీరినా కఠిన చర్యలు తప్పవని సిఐ కౌలుట్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్, 144సెక్షన్ అమలులో ఉందన్నారు. కావున శింగనమల, నార్పల, గార్లదిన్నె మండలాల ప్రజలు ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడినా, బహిరంగ ప్రదేశాల్లో ఐదుగురు కన్నా ఎక్కువ గుమిగూడినా, ఆరుబయట ప్రదేశాల్లో డీజెలు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టమ్‌ను వినియోగించినా చర్యలు కేసులు నమోదు చేస్తామన్నారు.

## బెస్ట్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డు అందుకున్న ఉమాదేవి

**ప్రజాశక్తి -అనంతపురం**

పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఉపాధ్యాయురాలు ఉమాదేవి బెస్ట్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డు అందుకున్నారు. మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్ నిర్వహించిన సేవా కార్యక్రమాలకు ఉమాదేవికి గౌరవ డాక్టరేట్‌తోపాటు బెస్ట్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, మనం ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు మూసాఅలీఖాన్, మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు చక్రవర్తి, ప్రముఖ సినీ కవి దైవజ్ఞశర్మ, సినిమా సెన్సార్ బోర్డు సభ్యులు ఉదయ్‌కుమార్, ప్రముఖ కవి కంబదూరి షేక్ నబీరసూల్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంతోషమే సిఎం చంద్రబాబు ధ్యేయం

**ప్రజాశక్తి-రాయదుర్గం**

పేదలు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ ఎమ్మెల్యే పాల్గొని పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సామాన్యుడికీ ప్రగతి ఫలాలు అందించాలనేదే సీఎం చంద్రబాబు తపన అన్నారు. పేదలు ఆకలితో ఉండకూడదనే ఆయన ఆలోచన ప్రశంసనీయమన్నారు. ఇదే గ్రామంలో గతనెల ముఖ్యమంత్రి అర్జీల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారిలో 43 మందికి ఈనెల కొత్తగా ఫించన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పింఛన్లు పొందుతున్న వారు ఎవరి మీద ఆధార పడకుండా తమ కాళ్ల మీద నిలబడ్డామనే విశ్వాసం, భరోసాతో బతుకుతున్నారన్నారు. ఇకపోతే చంద్రబాబు నేమకల్లు గ్రామానికి రావడంతో గ్రామ భవిష్యత్ మారబోతోందన్నారు. ఆదర్శ వంతమైన గ్రామంగా తీర్చిదిద్దటానికి గ్రామంలో బిసి బాలుర ఆశ్రమ పాఠశాల, రూ.3.75 కోట్లతో ఆంజనేయ స్వామి ఆలయ ఆధునీకరణ చేస్తామన్నారు. సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు, అర్హులందరికీ పక్కాఇల్లు, ఇంటిపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఫలకాల ఏర్పాటు చేస్తామన్నారు. ఇతరత్రా మౌలిక సదుపాయాలతో నేమకల్లు గ్రామాన్ని జిల్లాలోనే ఓ ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతామని తెలిపారు.

### పింఛన్ల పంపిణీలో విప్ కాలవ శ్రీనివాసులు


పింఛన్ పంపిణీ చేస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు

**అనంతపురం రూరల్ :** బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ పాల్గొని పేదలకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు పెంచి ఇచ్చారన్నారు. అంతేగాకుండా ఉదయం 6 గంటలకే అధికారులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే అనంతపురం నగరంలోని 50వ డివిజన్ పరిధిలో ఉన్న అరుణోదయ కాలనీలో మంగళవారం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.

**శింగనమల :** మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో సర్పంచి దేగల లలితమ్మ, టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి నాగరాజు, నవీన్, నవీన్‌కుమార్, దేగల కిరణ్, దేగల హరీష్, దేగల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

**పామిడి :** ఎమ్మెల్యే గుమ్మనూరు తనయుడు, మండల ఇన్‌ఛార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు స్థానిక 4వ వార్డులో మంగళవారం సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒ పరంజ్యోతి, జనసేన నాయకులు నక్కల రామాంజనేయులు, టిడిపి బూత్ కన్వీనర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**నార్పల :** మండలంలోని బొందలవాడ గ్రామంలో మంగళవారం సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచి ఆలం వెంకట నరసానాయుడు, తహశీల్దార్ అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, విఆర్‌ఒ దాదాపీర్, వెల్ఫేర్ అసిస్టెంట్ శంషాద్‌బేగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతికి ప్రత్యేక బస్సు సర్వీసులు

**ప్రజాశక్తి-అనంతపురం**

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల సౌకర్యార్థం వివిధ ప్రదేశాలకు ఎపిఎస్ ఆర్‌టిసి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆథోని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, తిరుపతి, ఒంగోలు, నెల్లూరు, చెన్నై నుంచి జిల్లాకు రావడానికి జనవరి నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకూ 136 అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సంక్రాంతి అనంతరం ఈనెల 14వ నుంచి 19వతేదీ వరకూ తిరుగు ప్రయాణానికి 130 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదనపు బస్సుల్లో ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయడం లేదన్నారు. ప్రయాణికులు సాధారణ ఛార్జీలతోనే ప్రయాణం చేయవచ్చన్నారు. ముందుగా రిజర్వేషన్ చేసుకోవాలనుకునేవారు ఆర్టీసీ వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చన్నారు. రానుపోను టికెట్స్ ఒకేసారి బుక్ చేసుకున్న వారికి 10 శాతం టిక్కెట్ ధరలో రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పంటకోత ప్రయోగం

**పుట్లూరు :** మండల పరిధిలోని అరకటవేముల గ్రామంలో రైతు పావని సాగు చేసిన మొక్కజొన్న పంటలో మండల వ్యవసాయ అధికారిణి కాత్యాయిని ఆధ్వర్యంలో మంగళవారం పంటకోత ప్రయోగం చేశారు. ఇందులో భాగంగా నిర్ణీత స్థలంలో పంట కోత కోయగా 12.8 కిలోల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ హరి, విహెచ్‌ఎ ఆదినారాయణ, రైతులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ, సామరస్యం, సమానత్వాన్ని కాపాడుదాం

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

సమాజంలో స్వేచ్ఛ, సామరస్యం, సమానత్వాన్ని ప్రభుత్వాలతోపాటు మనవంతుగా కాపాడుకోవాలని అప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు టి.రామాంజినేయులు పిలుపునిచ్చారు. మంగళవారం ఐఎంఎల్ డిపో వద్ద హమాలీలతో 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కుల మతాలకు అతీతంగా ఐక్యమత్యంతో మెలుగుదామంటూ కరపత్రాలు ఆవిష్కరించారు. సోముల దొడ్డి, నర్సినే కుంట, నాగిరెడ్డిపల్లి, చిన్న కుంట, ఆకుతోటపల్లి, ఇటుకలపల్లి, మన్నీలలో సిపిఎం అనంతపురం రూరల్ మండల కమిటి ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ మతసామరస్యం, సమానత్వం, స్వేచ్ఛా హక్కులపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు పుష్పరాజు, ఓబులయ్య, హమాలీలు, నాగార్జున, మోహన్ రెడ్డి, తిరుపాలు, ప్రసాదు, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను ప్రదర్శిస్తున్న సిపిఎం నాయకులు, హమాలీలు

# ప్రజలకు ప్రముఖుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ప్రజాశక్తి-అనంతపురం క్రైం**

జిల్లా ప్రజలకు ఎస్పీ పి.జగదీష్ మంగళవారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కొత్త ఏడాదిలో జిల్లాలోని రైతులు, శ్రామికులు, కర్షకులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, పిల్లలు, విద్యార్థులు, తదితర అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్య, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలు ఎంచుకుని అభివృద్ధిపథాన నడవాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలు ప్రశాంతంగా జీవించాలని, ప్రజలకు ఏ కష్టం, ఇబ్బంది వచ్చినా మీ వెంటే ఉంటామన్నారు. ప్రజలు కూడా పోలీసుశాఖతో సహకరించాలని కోరారు.

**అనంతపురం రూరల్ :** నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చే ప్రజలు, నాయకులు, ప్రజలు అధికారులు, కేకులు, పూల బొకేలు, శాలువాలు, పూలహారాలు తీసుకురావద్దన్నారు. వీలుంటే విద్యార్థులకు ఉపయోగపడే నోటుబుక్కులు, పెన్నులు ఇవ్వాలని కోరారు.

**అనంతపురం :** వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మంగళవారం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతిఒక్కరూ బాధ్యతతో వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని, ఆ దిశగా అందరూ ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త సంవత్సరం ప్రేరణనిస్తుందని తెలిపారు.

ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు:

ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు వైసిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలకు ఆ దేవుడు అష్ట ఐశ్వర్యాలు ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని అమలు చేయాలని కోరారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడా ఛైర్మన్ టిసి.వరుణ్ మంగళవారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వంగా ప్రజల్లో మన్ననలు పొందుతుండడం శుభపరిణామం అన్నారు. ప్రజాశ్రేయస్సే పరమావధిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, తమ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో నూతన లక్ష్యాలను ఏర్పరచుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

**ఉరవకొండ :** జిల్లా ప్రజలందరికీ శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో నూతన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలన్నారు. ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని వారికి ఆర్థికంగా కలిసి రావాలని ఆకాంక్షించారు.

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ గత సంవత్సరములో చేదు అనుభవాలను విడిచిపెడుతూ మంచి ఆలోచనలతో జ్ఞాపకాలతో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సంతోషంగా ఉండాలన్నారు.



అశ్వర్థ నారాయణ రెడ్డి కి నివాళులర్పిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

## వృత్తిలో నైపుణ్యత పెంపొందించుకోవాలి

**ప్రజాశక్తి-హిందూపురం**

వృత్తిలో నైపుణ్యతను పెంపొందించుకొని రాణించాలని స్థానిక అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ న్యాయవాది అశ్వర్థ నారాయణరెడ్డి సంస్మరణ సభను మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీజే తో పాటు సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జిలు రాజ్యలక్ష్మి, లలితా లక్ష్మి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సుకుమార్, ఏపీపీ ఇందాద్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి తదితరులు అశ్వర్థ నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుదర్శన్, శివశంకర్, నాగరాజు రెడ్డి, వన్నెరప్ప, రామచంద్రప్ప, సిద్ధూ, కృష్ణమూర్తి, రకీబ్, త్రివేణి రెడ్డి, కళావతి, నవేరా తదితరులు పాల్గొన్నారు.

# వందశాతం పింఛన్ల పంపిణీకి చర్యలు

### ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. అనంతపురం పట్టణం 41వ డివిజన్ పరిధిలోని హైదర్ వలీ కాలనీ, ఎల్‌బి నగర్‌లలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌తో కలిసి లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పింఛన్లు తొలి రోజే వంద శాతం పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ల పంపిణీ చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో తొలిరోజే రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు అందిస్తుంటే పెద్ద కొడుకే వచ్చి పింఛన్ ఇస్తున్నట్లు ఉందంటూ వారు చెబుతున్న మాటలు సంతోషాన్ని ఇస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండగా అడ్డగోలు నిర్ణయాలు తీసుకుని ప్రజల్ని ఇబ్బంది పెట్టారన్నారు. రూ.1.29లక్షల కోట్ల భారాలను గత ప్రభుత్వం ప్రజలపై వేసిందన్నారు. నాడు భారాలు వేసి ఇప్పుడు ప్రజల్లోకి వచ్చి విద్యుత్ ఛార్జీలు పెంచారని ఉద్యమాలు చేయడం సిగ్గుచేటుగా ఉందన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు గడచిన ఆరు నెలల్లో ఏరోజైనా అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడారాని ప్రశ్నించారు. ప్రజలు వైసిపి నాయకుల మోసాన్ని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ రామలింగేశ్వర్, అనంతపురం అర్బన్ తహశీల్దారు హరికుమార్, సచివాల ఉద్యోగులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



అనంతపురంలో పింఛన్లను పంపిణీ చేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎమ్మెల్యే దగ్గుపాటి

## పరిశ్రమలో కార్మికుడికి గాయాలు

**ప్రజాశక్తి-హిందూపురం**

హిందూపురం మండలం తూముకుంట పారిశ్రామిక వాడలోని రోల్వేల్ కన్వేయర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో మంగళవారం విధి నిర్వహణలో ఉన్న సిఎన్‌సి ఆపరేటర్ బి. రామాంజనేయులు గాయపడ్డాడు. ప్రమాదవశాత్తు యంత్రంలో కార్మికుడుకి కుడి చేయి చిక్కుకోవడంతో రెండు వేళ్ళు తెగిపోగా మరో వేలికి తీవ్ర గాయమైంది. వెంటనే తోటి కార్మికులు హిందూపురంలోని రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సను అందించిన వైద్యులు మెరుగైన చికిత్స కొరకు బెంగళూరులోని సిఎంఆర్ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంలో యాజమాన్యం సంపూర్ణంగా బాధ్యత వహిస్తూ కార్మికుడికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవి కుమార్ తదితరులు డిమాండ్ చేశారు. దీంతో పాటు కార్మికుడికి ఈఎస్ఐ కార్డు ఉందని, ఈఎస్ఐ నిబంధనల మేరకు ప్రమాదంలో చేతికి ఉన్నా వేళ్ల తెగిపోతే పెన్షన్ అందిస్తారని అన్నారు. దీనికి ప్రమాదం జరిగిన 24 గంటల లోపు ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ విషయంపై పరిశ్రమ నిర్వహకులు ప్రత్యేక శ్రద్ద తీసుకుని, కార్మికుడికి అన్ని విధాల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఐలు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ ఆవిష్కరించారు. మంగళవారం జిల్లా కోర్టులో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాలెండర్ న్యాయవాదులు, సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్‌అధ్యక్షులు గురుప్రసాద్, జిల్లా కోర్టు పిపి హరినాథ్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు వెంకటరాముడు, శ్రీనివాస్‌రెడ్డి, ఐలు జిల్లా అధ్యక్షులు వీరమాసప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సతీష్, రాష్ట్ర కమిటి సభ్యులు సూర్యచంద్రయాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జిసి ప్రకాష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ లీగ్‌లో బ్రహ్మసముద్రం విద్యార్థిని సత్తా

**ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం**

మండలంలోని జెడ్పీ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న శకుంతల డిసెంబర్ 30న జిల్లాస్థాయిలో జరిగిన ఈనాడు స్పోర్ట్స్ లీగ్‌లో 100 మీటర్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సి.చంద్రమౌళి, పిఇటి ఇబ్రహీం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెస్ పోటీల్లో శకుంతల పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు హనుమంతురెడ్డి, వెంకటనారాయణ, విజయలక్ష్మి, తిప్పేస్వామి, రవికుమార్, షేక్షావలి, తదితరులు అభినందించారు.

## యుటిఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-గుంతకల్లు**

ఏపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ డైరీని మున్సిపల్ కమిషనర్ నయీమ్‌అహ్మద్, రాజేంద్రప్రసాద్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ రాఘవ, అర్బన్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, రాజకుమార్, రూరల్ శాఖ అధ్యక్షులు కల్పన, నాయకులు మల్లికార్జున, శంకరయ్య, సిద్ధయ్య, యల్లన్న, రమేష్, అబ్దుల్ రఫీ, సుధాకర్, చిన్న రంగన్న, చలపతి పాల్గొన్నారు.

## నూతన ఆలోచనలతో ముందుకు వెళ్దాం

**హిందూపురం :** నూతన ఆలోచనలతో ముందుకు వెళదామని న్యాయమూర్తులు కంపల్లె శైలజ, శ్రీధర్, రాజ్యలక్ష్మి, లలితా లక్ష్మి, సుకుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డిలతో పాటు న్యాయవాదులు, వివిధ కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.




# న్యూతన శోభ

- సరికొత్త ఆశలతో 2025కు స్వాగతం
- కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ యువత ఆనంద హేల
- అర్ధరాత్రి రోడ్లపై కేక్ కటింగ్‌లు
- ఒకరికొకరు శుభాకాంక్షలు




**ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి**

2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం అర్ధరాత్రి వరకు నగరాలు, పట్టణాల్లో వేడుకలు జరిగాయి. 2025 నూతన సంవత్సరం వేడకలకు కొన్ని చోట్ల ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. హోటళ్ల, బేకరీ, స్వీట్ షాపులు, బొకే దుకాణాలు ప్రత్యేకంగా అలకరించారు. ఈ షాపుల్లో ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. కొన్ని సంస్థలు నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేకమైన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. రాత్రి పది గంటల నుంచి బయట సామూహికంగా కలువడానికి వీల్లేదని పోలీసులు సూచనల మేరకు వారికి అనుకూలమైన ప్రాంతాల్లో కొత్త సంవత్సర వేడుకలకు అర్ధరాత్రి 12 గంటల వరకు తమ సన్నిహితులు, స్నేహితులతో జరుపుకున్నారు.

**రాజకీయ సందడితో ముగిసిన 2024**

గతేడాది అంతా రాజకీయ సందడితోనే ముగిసింది. సార్వత్రిక ఎన్నికలుండటంతో అంతా రాజకీయ సందడితోనే నడిచింది. ఈ ఎన్నికల్లో పాలకప్రభుత్వం వైసిపి గద్దెదిగి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అప్పుడే ఆరు మాసాలు కూడా కొత్త ప్రభుత్వం పూర్తి చేసుకుంది. 2024లో ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇందులో అనేక మంది మృత్యువాతపడ్డారు. ప్రకృతి పరంగానూ ఆశ, నిరాశల మధ్యనే నడిచింది. వర్షాభావం, అధిక వర్షాలు రెండూ ఒకే ఏడాదిలో నెలకునే విధంగా ప్రకృతి ఉండటంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. రెండు విధాలుగానూ రైతులు నష్టపోయారు. అధిక వర్షాలొచ్చి డ్యామ్‌లు నిండినా జిల్లాకు తగినంత సాగునీటిని తెచ్చుకోలేని పరిస్థితికూడా ఉంది. దీన్ని అధిగమిస్తామని కూటమి ప్రభుత్వం చెబుతోంది.



**నూతన సంవత్సరంలోనైనా కలిసొచ్చేనా..**

కొత్త సంవత్సరంలోనైనా ప్రకృతి తోడ్పాటు, ప్రభుత్వ సహకారం తోడవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. పెరిగిన ధరలు, పడుతున్న ప్రభుత్వ భారాలను తగ్గాలని కోరుకుంటున్నారు. వర్షాలు బాగా వచ్చి పంటలు పండాలని, పండిన పంటకు గిట్టుబాటు ధర ఉండాలని అన్నదాతలు కోరుకుంటున్నారు.

**కేక పుట్టించిన కేకులు**

కొత్త సంవత్సరంలో కేకుల హడావుడి అంతా ఇంత కాదు. మంగళవారం మధ్యాహ్నం నుంచే వీటి కొనుగోళ్ళ ప్రారంభం అయ్యాయి. మిత్రులు, కుటుంబ సభ్యుల మధ్య కేక్‌ను కట్ చేస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు. కేకుల్లో న్యూ ఫ్రూట్ ఫెస్టీ, నట్ ఫేస్టీ, చాక్లెట్ షిప్స్, చాకో డిలైట్, నోకట్ ఫెస్టీ, బటర్‌స్కాష్, ఫేస్టీ, ఫ్రెష్ స్ట్రాబెర్రి లిచీ ఫ్రూట్ వంటి 30 నుంచి 40 రకాలు కేకులు అందుబాటులో అమ్మకం దారులు ఉంచారు. ప్రముఖులకు శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున బుకేలను అందించేందుకు వాటిని పెద్దఎత్తున జనం కొనుగోలు చేస్తున్నారు.

# సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్-రూపానాయక్ తండాలో పింఛన్ల పంపిణీ



పింఛన్ అందించి లబ్ధిదారురాలితో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి- ఉరవకొండ టౌన్

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమంగా ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. మంగళవారం ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని వజ్రకరూరు మండలం రూపానాయక్ తాండా (వెంకటాంపల్లి పెద్ద తాండా) గ్రామంలో ఒకరోజు ముందుగానే లబ్ధిదారుల ఇంటి వద్దకే స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని మంత్రి తనిఖీ చేశారు. కేంద్రంలో అందిస్తున్న సౌకర్యాలపై చిన్నారులతో మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం గ్రామంలో పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం కోసం ఎన్ఆర్ఈజీఎస్ కింద ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. సిసి రోడ్లు నిర్మాణం పూర్తికాగా, క్యూరింగ్ పూర్తి అయినా రోడ్లపై మట్టి ఎత్తిన తర్వాతే బిల్లులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలు, నమ్మకంతో ఏర్పడిందన్నారు. రాష్ట్రానికి మంత్రి అయినా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి తాను కూలీగానే పనిచేస్తానని మరోసారి స్పష్టం చేశారు. అధికారం ప్రజలకు ఉపయోగపడే ఆయుధం కావాలన్నారు. గత ప్రభుత్వం అప్పుల కుంపటి ఇచ్చిపోయారని, దానిని సరి చేసేందుకు ఉదయం, రాత్రి కూడా పనిచేయాల్సి వస్తోందన్నారు. రాయలసీమకు నీళ్లు వస్తే తప్ప భవిష్యత్తులో అభివృద్ధి జరగదని భావించి నీటిని తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని తెలియజేశారు. తాను ఎక్కడికి వెళ్లినా తన ఆలోచన ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లెనూ అభివృద్ధి చేస్తామన్నారు. తాగు, సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడంతోపాటు చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రూపా నాయక్ తండాలో పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం చాలామంది అర్జీలు పెట్టుకున్నారని వారందరికీ న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీవో ఎబిబిఎస్‌బి శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు, ఎంపిపి రమాదేవి, సర్పంచి కొర్ర శివాజీ, వెంకటాంపల్లి సర్పంచి కమలమ్మ, ఎంపిడీవో వరప్రసాద్, ఈవోఆర్డీ దామోదర్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు ఉమామహేశ్వర్ రెడ్డి, లీలేష్ రావు, దామానాయక్, గన్నేనాయక్, బాలునాయక్, హనుమేష్, సర్వేయర్ వంశీ, పంచాయతీ సెక్రటరీ మురళీమోహన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నామ శిలాఫలకాలు ధ్వంసం



ధ్వంసమైన శిలాఫలకం

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండల పరిధిలోని సంతే కొండాపురం పంచాయతీ పరిధిలోని సూగేపల్లి గ్రామంలో చనమల్లప్ప స్వామి గుడి సమీపంలో చింతవనంలో ఏర్పాటు చేసిన నామ శిలాఫలకాలను సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. చింతవనంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు సంబంధించి 150 నామ శిలాఫలకాలకు పెయింటింగ్ వేసి పనుల వివరాలను పొందుపరిచారు. మంగళవారం విషయం తెలుసుకున్న సర్పంచి మల్లేల వనిత మల్లికార్జున మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గత రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 50 సిమెంట్ నామ శిలాఫలకాలను ధ్వంసం చేశారన్నారు. వెంటనే దుండగులను పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుపై స్పందించిన ఎస్ఐ నరేంద్రకుమార్ త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో పెంకులు మల్లికార్జున, కొండాపురం, కోనాపురం, సూదేపల్లి గ్రామస్తులు ఉన్నారు

## కోరం లేక ఆగిన కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపల్ కార్యాలయంలోని సభా మందిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ బి. వన్నూరుబీ అధ్యక్షతన మంగళవారం నిర్వహించాల్సిన సాధారణ కౌన్సిల్ సమావేశం కోరం (కౌన్సిల్ సభ్యులు) లేక ఆగిపోయింది. 25 మంది కౌన్సిలర్లు, ముగ్గురు సభ్యులు ఉండగా మున్సిపల్ చైర్ పర్సన్ బి. వన్నూరుబి, కమిషనర్ బి.జబ్బర్‌మియా, వివిధ విభాగాల అధికారులు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. అయితే మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్లు,కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ఏ ఒక్కరు హాజరు కాకపోవటంతో సమావేశం జరగలేదు. దీంతో అజెండాలోని 54 అంశాలు చర్చకు రాకపోక పలు అభివృద్ధి పనులపై తీర్మానం ఆమోదం కాలేదని సమాచారం.

## 'పరీక్ష పే చర్చ'ను విజయవంతం చేయండి

అనంతపురం సిటీ : ప్రధానమంత్రితో పిల్లలతో నిర్వహించే పరీక్షా పే చర్చ-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిఇఒ ప్రసాద్‌బాబు మంగళవారం ప్రకటనలో తెలిపారు. https://innovateindia1.mygov.in అనే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో జనవరి 14వ తేదీ వరకూ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు.

## కంప్యూటర్ అందజేత

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్, ఇన్వర్టర్ కొనుగోలు చేసేందుకు జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్నవడుగూరు దివాకర్‌రెడ్డి మంగళవారం రూ.50వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి చిన్న చిన్న సమస్యలు ప్రజలకు ఇబ్బందిగా మరకూడదన్నారు. కార్యాలయాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.




తహశీల్దార్ కార్యాలయానికి కంప్యూటర్, ఇన్వర్టర్‌ను అందజేస్తున్న టిడిపి నాయకులు దివాకర్‌రెడ్డి

# ఉరవకొండ వైసిపికి బిగ్‌షాక్

## ముగ్గురు జడ్పిటిసిలు, ఎంపిపి, వైసిపి నాయకులు టిడిపిలో చేరిక

## కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి పయ్యావుల

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ నియోజకవర్గంలో వైసిపి పెద్ద షాక్ తగిలింది. వైసిపికి చెందిన ముగ్గురు జడ్పిటిసిలు, బెలుగుప్ప ఎంపిపితోపాటు పలువురు వైసిపి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. విడపనకల్లు మండలం జడ్పిటిసి హనుమంతు, వైసిపి మండల అధ్యక్షుడు బసన్న, వజ్రకరూరు జడ్పిటిసి తేజస్విని, ఆమె భర్త వసికేరి రమేష్, కూడేరు జడ్పిటిసి అశ్విని, ఆమె భర్త తుప్పటి హరీష్, బెలుగుప్ప మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు పెద్దన్న, తదితరులు టిడిపిలో చేరారు. ఈమేరకు వీరికి మంగళవారం ఉరవకొండ మండల పరిధిలోని మంత్రి స్వగ్రామం కౌకుంట్లలో మంత్రి పయ్యావుల కేశవ్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలలోనే జరుగుతున్న అభివృద్ధిని చూసి టిడిపి వైపు ఆకర్షితులైనట్లు పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రత్యేకించి ఉరవకొండ నియోజకవర్గంను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో పయ్యావుల నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకుని వైఎస్ఆర్‌సిపిని వీడుతున్నట్లు వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి అరాచక పాలన చూసిన, అనంతరం ఏర్పడిన ఎన్‌డిఎ ఆరు నెలల పాలనను ప్రజలు భేరీజు వేసుకుంటున్నారన్నారు. ఆరు నెలలలోనే రాష్ట్రం పురోగతి దిశగా అడుగులు వేస్తుందని మంత్రి వివరించారు. విజనరీ లీడర్ చంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం భవిష్యత్తులో అభివృద్ధి వైపు దూసుకుపోతుందని కేశవ్ తెలిపారు.



టిడిపిలోకి చేరిన వారితో మంత్రి పయ్యావుల కేశవ్

# కొనసాగిన దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

నగరంలోని నీలం సంజీవరెడ్డి మైదానంలో నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య (పిఎంటి, పిఇటి) పరీక్షలు మంగళవారం 2వరోజు కూడా ఎస్పీ పి.జగదీష్ స్వీయ పర్యవేక్షణలో పారదర్శకంగా కొనసాగాయి. దీంతో తెల్లవారుజామునే అభ్యర్థులు స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానం చేరుకున్నారు. అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించారు. తర్వాత బయోమెట్రిక్ తీసుకున్నారు. తదనంతరం ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్‌మెంట్స్ నిర్వహించారు. అనంతరం 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. దేహదారుఢ్య పరీక్షల వద్ద ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆధునిక ఆర్ఎఫ్ఐడి కంప్యూటరైజ్ టెక్నాలజీతో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ ప్రక్రియ యావత్తు పారదర్శకంగా జరిగేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించారు. జిల్లా ఎస్పీ అక్కడే ఉంటూ స్వీయ పర్యవేక్షణ చేశారు. ఏదైనా సమస్యల పై అప్పీల్ చేసుకునే వారు రిక్రూట్‌మెంట్ సెల్ రాసి ఇచ్చి జనవరి 17న అప్పీలుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఎఆర్), డీఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, ఐటి కోర్ టీం సిబ్బంది పాల్గొన్నారు.



కంప్యూటర్‌లో అభ్యర్థుల వివరాలను తెలుసుకుంటున్న ఎస్పీ జగదీష్

## ఆంజనేయ స్వామి ఆలయ రథానికి విరాళం

ప్రజాశక్తి-కుందుర్పి

బొబ్బిలికుంట ఆంజనేయస్వామి ఆలయ రథానికి కుందుర్పి గ్రామానికి చెందిన మందలపల్లి బీమప్ప కుటుంబ సభ్యులు మంగళవారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అతావుల్లా, జైచంద్ర, జయన్న, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంతోషమే ప్రభుత్వ లక్ష్యం

## ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పంటలకు గిట్టుబాటు ధర అందించి వారిని సంతోషంగా చూడటమే ధ్యేయమన్నారు. స్థానిక సమస్యలను వినడం, అధికారులతో చర్చించి పరిష్కారం చూపడమే తమ పని అన్నారు. 2014-2019 చంద్రబాబు పాలనలో స్వర్ణయుగం రాజ్యమేలిందన్నారు.రైతులకు బిందు సేద్యం, స్ప్రింకర్లను 90 శాతం సబ్సిడీ, ట్రాక్టర్లను 50శాతం సబ్సిడీతో అందజేశామన్నారు. సూక్ష్మ పోషక ఎరువులు, నవధాన్యాలను ఉచితంగా అందజేసి రైతులను ప్రోత్సహించామన్నారు. ఇకపై కూడా డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లు, ట్రాక్టర్లను అందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం డ్రోన్ సాంకేతికత ద్వారా పంటలపై రసాయన మందులు పిచికారి చేసే విధానం, తైవాన్ పంపుల ఉపయోగం వంటి వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎపిపి దాసరి సునీత, జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మల్లీశ్వరి, వ్యవసాయశాఖ ఎడిఎ రవి, పశుసంవర్ధక శాఖ ఎడి రత్నకుమార్, పట్టుపరిశ్రమశాఖ ఎడి ఆంజనేయులు, తహశీల్దార్ పుణ్యవతి, మండల అభివృద్ధి అధికారి సొలమన్‌రాజ్, ఉద్యానశాఖ అధికారిణి శైలజ, వ్యవసాయ అధికారి శ్యాంసుందర్‌రెడ్డి, మండల కన్వీనర్ అశోక్, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



పింఛను పంపిణీ చేస్తున్న మంత్రి సవిత



పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

## మంత్రి సవిత

**ప్రజాశక్తి-పెనుకొండ**

త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. మంగళవారం పెనుకొండ పట్టణం, అడదాకులపల్లిలో చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఇంటి ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఎలా ఉంది, ఫింఛన్ ఎంత వస్తోందని, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పింఛను తీసుకుంటున్న వ్యక్తి మృతిచెందితే వెంటనే ఆయన భార్యకు పెన్షన్ మంజూరు చేసే విధానంలో మార్పులు చేశారని చెప్పారు. మూడు నెలలుగా వివిధ కారణాలతో పెన్షన్ తీసుకోని 50 వేల మందికి రెండు మూడు నెలల పింఛను ఒకేసారి అందజేస్తున్నామని చెప్పారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. ఐదేళ్ల జగన్ పాలనలో బటన్ నొక్కడం తప్పితే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సిద్దయ్య, తెలుగు యువత నాయకులు మాజీ సర్పంచి ప్రసాద్ ఉపేంద్ర నాయక్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చెన్నేకొత్తపల్లి :** ఒక వైపు పచ్చని పొలాల మధ్య వరి నాట్లు.. ఇంకో వైపు కూలీల చేతిలో పింఛన్ డబ్బు పెడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మంగళవారం గడిపారు. రాప్తాడు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో జరిగిన పింఛన్ల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం హరియాన్ చెరువు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది కలసి నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేశారు. అనంతరం రామగిరి మండల కేంద్రంలో వ్యవసాయ పొలాల్లోకి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అక్కడ మహిళలు వరినాట్లు వేస్తుండటంతో వారితో కలసి వరినాట్లు నాటారు.

**గాండ్లపెంట :** మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, తహశీల్దార్ బాబురావు, టిడిపి మండల కన్వీనర్ సి కొండయ్య, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ సోమశేఖర్ రెడ్డి, సర్పంచులు ఎస్ రహమతుల్లా, శివప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడాలని కెవిపిఎస్ వినతి

**ప్రజాశక్తి -పెనుకొండ టౌన్**

భారత రాజ్యాంగాన్ని కాపాడాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్ధసారథి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ,జిల్లా అధ్యక్షులు అన్నమయ్య, కెవిపిఎస్ హిందూపురం పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు గంగాధర్, జీకే ప్రకాష్ వెంకట్రాముడు,తిప్పన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశంలో హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ గురించి అనుచితంగా మాట్లాడడం దుర్మార్గం అన్నారు. ఆయన వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని అన్నారు. అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారని అన్నారు. అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై హిందూపురం పార్లమెంటు సభ్యులు బీ.కే.పార్థసారథి పార్లమెంట్లో మాట్లాడాలని కోరారు.

## వైజ్ఞానిక ప్రదర్శన

**ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్**

మండల పరిధిలోని బీడుపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్య వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న ఉన్నత పాఠశాల విద్యార్థులు వ్యక్తిగత, సామూహికంగా తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఇఒ 2 బొల్లె ప్రసాదు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులే కాక గణితం, సైన్సు ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా తయారుచేసిన నమూనాలను సైతం ప్రదర్శించారు. ఇందులో వ్యక్తిగతంగా ఒకటి, సామూహికంగా తయారు చేసిన నమూనా ఒకటి జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు ఎంఇఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరాముడు, మండలంలోని ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ధర్మరం టౌన్ :** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్ఎం రఫీక్ మాట్లాడుతూ డీఈవో ఆదేశాల మేరకు ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించామన్నారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి 41 ప్రదర్శనలను ఉపాధ్యాయుల సహకారంతో ప్రదర్శించడం జరిగిందన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, ప్రసాద్, రంగయ్య, రామకృష్ణ, హరికృష్ణ ,నాగేంద్ర, లీలావతి, నాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రగతి, గ్లోబల్ జైన్ పాఠశాలల్లో పోషకాహార పండుగ

**ప్రజాశక్తి-పెనుకొండ**

ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలల్లో పోషకాహార పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పిల్లలందరూ చెఫ్ వేషధారణలో వివిధ వంటకాలు తయారు చేశారు. ఇంటి నుంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకొచ్చి ప్రదర్శించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థి దశలో తీసుకొనే ఆహారం ప్రభావం గురించి వివరించారు. ఆహారంలో వీవైనంత అధికంగా విటమిన్లు, పిండి, పీచు పదార్థాలు, అల్పంగా కొవ్వులు, నూనెలు కలిగి ఉండాలని తెలిపారు. సాంప్రదాయ వంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థినికి చేయూత

**ప్రజాశక్తి - ధర్మవరం టౌన్**

పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ కళాశాలలో చదువుతున్న భార్గవి అనే పేద విద్యార్థినికి వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ చేయూతను అందించారు. తన వంతుగా రూ.4,000 సహాయాన్ని అందించారు. ఈ డబ్బును డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ముసలిరెడ్డికి అందజేశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి ప ల్లె

**ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె పుట్టపర్తి మండల పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లి సమీపంలో హంద్రీనీవా కాలువ ద్వారా పారుతున్న కృష్ణాజిల్లాలను బుక్కపట్నం చెరువుకు మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్మవారి పల్లి సమీపంలో హంద్రీ నీవా కాలవ వద్ద రైతులు, జేసిబి తో కాలువకు గండి కొట్టి చెరువులోకి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్లు రామాంజనేయులు విజయ్ కుమార్, శుభచంద్ర, రామ్, సూరి, సురేష్, గంగాధర్‌నాయుడు, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, కిష్టప్ప, దేవనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




కోర్టు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్జి, తదితరులు

## ప్రజాశక్తి కోర్టు క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-పెనుకొండ**

ప్రజాశక్తి కోర్టు క్యాలెండర్‌ను పెనుకొండ సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్ మంగళవారం ఆవిష్కరించారు. ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో న్యాయాధికారి చాంబర్లో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిపోర్టర్ ప్రకాష్ గౌడ్, ప్రజాశక్తి సిబ్బంది నాగార్జున, న్యాయవాది శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడా పోటీలు

**ప్రజాశక్తి -ధర్మవరం రూరల్**

అనంతపురంలో నగరంలోని ఆర్ డి టి మైదానంలో జరిగిన క్రికెట్,కబడ్డీ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ పోటీల్లో మండలంలోని కొత్తపేట బాలికల పాఠశాలలో విద్యార్థినులు క్రికెట్, కబడ్డీ పోటీల్లో రన్నర్స్‌గా నిలిచారు, క్రికెట్ జట్టులో హస్మిత నందిని, సుకన్య, హేమలత, పల్లవి, ప్రణిత, నవ్య, సహస్ర, గయిని, సురేఖ, ప్రత్యూష, లహరి ప్రతిభ కనపర్చారు. అదే విధంగా కబడ్డీ పోటీల్లో నవ్య, హాస్మిత, జోష్ణ, హిమబిందు, చంద్రిక, సాయి జ్యోతి, భువన సాయి, బృంద, మానస రన్నర్స్‌గా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మేరీ వరకుమారి ప్రతిభా విద్యార్థినులను అభినందించారు.

## విద్యాబోధనలో నాణ్యత పెంచాలి

**ప్రజాశక్తి - అగళి**

విద్యాబోధనలో నాణ్యత పెంచాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం మండలం లోని జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థినులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. మధ్యాహ్న భోజనం వసతులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి మండల కన్వీనర్ కుమార్ స్వామి, జెడ్‌పిటిసి ఉమేష్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడికి సన్మానం

**ప్రజాశక్తి - లేపాక్షి**

మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రాంజీ నాయక్ ఉద్యోగ విరమణ పొందారు. దీంతో ఆయనను మంగళవారం ఘనంగా సన్మానిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ అనంద్ కుమార్, ఎంపీడీవో నరసింహ మూర్తి, నల్లచెరువు ఈవోఆర్డీ శకుంతల, ఎంఇఒలు నాగరాజు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలతో అనర్థాలు

**ప్రజాశక్తి - బుక్కపట్నం**

బాల్యవివాహాలతో అనర్థాలు వస్తామని బాల్యవివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ కృష్ణమూర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కౌశల్య సాయి తెలిపారు. పౌర హక్కుల దినోత్సవంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని గునిపల్లి గ్రామంలోనిపౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టాలని, ఎస్సీ ఎస్టీ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, వీఆర్వో సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - నల్లచెరువు**

మండల కేంద్రంలోని నల్లగుట్ట వీధిలో నివాసముండే వైఎస్సార్ సీపీ కార్యకర్త సూర్యనారాయణ(45) బ్రెయిన్ స్ట్రోక్ తో తిరుపతిలోని ఒక ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నల్లచెరువు మాజీ సర్పంచి మొండెం రవికుమార్ రెడ్డి బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.కదిరి వైసీపీ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ ఆదేశాలతో తక్షణ సాయంగా 10వేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి నరసింహా రెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, గోవిందు, చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

**ప్రజాశక్తి -ధర్మవరం రూరల్**

చదువు తోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ధర్మవరం రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు, మంగళవారం మండల పరిధిలోని మోటుమార్ల వద్ద వున్న కెజిబివిలో విద్యార్టినులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ చదువును ఇష్టపడి చదవాలని అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు, ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కులపై అవగాహన అవసరం

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

పౌరులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండి వంద శాతం పొందాలని అనంతపురం రూరల్ మండల తహశీల్దార్ మోహన్ కుమార్ అన్నారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం రాచానపల్లిలో ఫాదర్ విన్‌సెంట్ ఫెర్రర్ కమ్యూనిటి హాల్‌లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. తహశీల్దార్ మోహన్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ రాంబాబు, డివిఎంసి జిల్లా కమిటి సభ్యులు బిసిఆర్.దాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మోహన్‌కుమార్, ఎస్‌ఐ రాంబాబు మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి దళారులను ఆశ్రయించొద్దని నేరుగా అధికారులనే కలిసి సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ వరలక్ష్మి, సుబ్రమణ్యం, నాగేంద్ర, శ్రీకాంత్, మధు, సుదర్శన్ పాల్గొన్నారు.


**బెలుగుప్ప :** మండలంలోని ఎర్రగుడి గ్రామంలో ఉన్న ఆర్డీటీ పాఠశాలలో పౌర హక్కులపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ షర్మిల, ఎస్‌ఐ శివ మాట్లాడుతూ పౌర హక్కుల చట్టం 1964 జూలై 2న అమలు లోకి వచ్చిందన్నారు. కావున చట్టంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ వెన్నెల, టిడిపి నాయకులు దబ్బర లక్ష్మీనారాయణ, శివరామకృష్ణ, ఎర్రిసామి, రాజు, చిరంజీవి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణదుర్గం రూరల్ :** భారత రాజ్యాంగం రూపొందించిన చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని తహశీల్దార్ భాస్కర్ సూచించారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సిబావి గ్రామంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి పౌరునికీ హక్కులు ఉంటాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని సమాజంలో గౌరవంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీరాములు, సబ్ డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

**ప్రజాశక్తి-ఉరవకొండ**

కౌశల్–2024 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీల్లో ఉరవకొండ జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బి.ఆశ్రిత పోస్టర్ ప్రెజెంటేషన్ అంశంలో కన్సలేషన్ అవార్డు, రివార్డుతోపాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈమేరకు సోమవారం విజయవాడలోని జాతీయ ప్రణాళికా వాస్తు కళా విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఆశ్రీతకు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఎందుకూ పనికిరాని 'మానవ మలం' నేడు అనేక రకాలైన మానవ రుగ్మతలకు ఔషధంగా పని చేస్తోందని, నేడు బ్లడ్‌బ్యాంకు, గోల్డ్‌బ్యాంకు, మనీబ్యాంకుతోపాటు స్టూల్ బ్యాంక్స్ కూడా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్నాయని వివరించారు. ఆరోగ్య వంతమైన మానవ మలాన్ని స్వీకరించి ప్రాసెస్ చేసి ఫెకోల్ మైక్రోబయోట ట్రాన్స్‌ప్లాంటేషన్ అనే ప్రక్రియ ద్వారా జీర్ణకోశ క్యాన్సర్, ఊబకాయం, షుగర్ మొదలైన వ్యాధి గ్రస్తులకు ఎక్కించి వ్యాధులను నయం చేస్తున్నారని, అంతేగాకుండా వివిధరకాల రుగ్మతలకు అతిగా వాడే యాంటీబయోటిక్స్ వల్ల పేగుల్లో జీర్ణశక్తిని కలిగించే ఈ కోలి అనే బ్యాక్టీరియా నశించడం వల్ల ట్యాబ్లెట్ తీసుకోవాల్సి వస్తోందన్నారు.


మొమెంటో అందుకుంటున్న ఆశ్రిత

## శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

### ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్

**ప్రజాశక్తి-శింగనమల**


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్

నిదనవాడ గ్రామంలో దళితుల శ్మశాన వాటికకు మూడెకరాల స్థలం కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు మంగళవారం మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిదనవాడలో శ్మశాన వాటిక లేకపోవడంతో దళితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున వెంటనే అధికారులు స్పందించి దళిత కుటుంబాల శ్మశాన వాటిక కోసం మూడెకరాల భూమి కేటాయించాలని కోరారు. అలాగే స్థలాలు లేని దళితులకు ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్ సాకే బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి కొండారెడ్డి, పి.శ్రీనివాసులు, లక్ష్మీపతి, రమణారెడ్డి, మేకల పెద్దన్న, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా న్యూఇయర్ వేడుకలు చేసుకోవాలి

### డీఎస్పీ శ్రీనివాసరావు

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**



ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ప్రజలందరు సంతోషంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. భరత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురంలో చేపట్టిన అవగాహన ర్యాలీని డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాష్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడిపి ఇతరులను ఇబ్బంది కలిగించకూడదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, నాయకులు నూరుల్లా, ఇస్మాయిల్, శీనా, వెంకటేష్, మసూద్, బుల్లే రాజు, నాగేంద్ర, ఆజాం, తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణతో అధిక దిగుబడులు

### మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య

**ప్రజాశక్తి-ఉరవకొండ**



మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య

సస్యరక్షణ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధిద్దామని విడపనకల్ మండల వ్యవసాయ అధికారి పేన్నయ్య సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఉండబండ, చీకులగురికి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు సాగు చేసిన పంట పొలాలను పరిశీలించి కంది కొనుగోలు కేంద్రాలపై రైతులకు వివరించారు. తర్వాత ప్రకృతి వ్యవసాయంలో పండిస్తున్న కూరగాయలు, చిరు ధాన్యల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉండబండ, చీకులగురికి గ్రామాల రైతులు, గ్రామపెద్దలు హెచ్‌పి వన్నూరుస్వామి, మహారాజు, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది తులసీనాయక్, సంధ్యా, సుధాకర్, శంకరమ్మ, వీఆర్వో కవిత, ఎంపిఇఒ లక్ష్మన్న, ఉండబండ లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు 20 మంది ఎంపిక

**ప్రజాశక్తి-ఉరవకొండ**

మండలంలోని చిన్నముష్టూరు గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తిరుపతికి చెందిన ప్రముఖ ఎసిల తయారీ సంస్థ నిర్వహించిన జాబ్‌మేళాలో 20 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కె ఆశ్రఫ్‌అలీ తెలిపారు. డిప్లొమా ఎలక్ట్రికల్స్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్‌కు చెందిన 25 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ హెచ్‌ఆర్ విభాగానికి చెందిన దొరబాబు అభ్యర్థులకు రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించి అర్హులైన 20 మందిని ఎంపిక చేసుకున్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి శిక్షణ అనంతరం రూ.18వేల వేతనంతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వై.సురేష్‌బాబు, ఇంజినీరింగ్ విబాగాధిపతి ఎన్.సులోచన, కళాశాల ప్రాంగణ నియామకాల అధికారి అలీ ఆఫ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలి : డీఎస్పీ

**ప్రజాశక్తి-రాయదుర్గం**


బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎస్పీ రవిబాబు

ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని డీఎస్పీ రవిబాబు సూచించారు. హెల్మెట్ ధరించడంపై మంగళవారం రాయదుర్గం పోలీసులు అవగాహన కల్పిస్తూ మంగళవారం పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ వినాయక కూడలి వరకూ సాగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణనష్టం జరిగితే అనేక కుటుంబాలు అనాథలుగా మారుతున్నాయన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు సీరియస్‌గా తీసుకుందన్నారు. ఇందులో భాగంగానే ఎస్పీ ఆదేశాల మేరకు రాయదుర్గంలో ఇన్స్‌పెక్టర్ జయనాయక్ ప్రత్యేక చొరవ తీసుకుని స్థానిక హీరో, బజాజ్, హోండా డీలర్లను సంప్రదించి 70 మందికి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కావున వాహనదారులందరూ హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్‌పెక్టర్ జయనాయక్, ఎస్‌ఐలు నబిరసూల్, గురుప్రసాద్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడునెలల్లో చేసిన అభివృద్ధి చూపుతాం రండి...

### మేయర్ వసీంకు కార్పొరేషన్ డైరెక్టర్లు సవాల్

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**


విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 7 నెలల కాలంలో ఏం అభివద్ధి చేశారన్నది చర్చకు సిద్ధమా అని మేయర్ వసీంతో పాటు వైసీపీ కార్పొరేటర్లకు పలువురు కార్పొరేషన్ డైరెక్టర్లు సవాల్ విసిరారు. మంగళవారం టిడిపి అర్బన్ నియోజకవర్గం కార్యాలయంలో పద్మశాలి ఫెడరేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్నలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇన్ని రోజులు కళ్లు ఉండి చూడలేని వ్యక్తి జగన్ మాత్రమే అనుకున్నామని.. కానీ ఇప్పుడు మేయర్ వసీం కూడా అలాగే తయారయ్యారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి 7నెలల్లో రూ.7 కూడా తేలేదంటున్నారు, ఇప్పటి వరకు ఎన్ని అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారో చూడాలన్నారు. డ్రైనేజీ చూసినా పూడిక తీత పనులు జరుగుతున్నాయని, డివిజన్‌లలో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంట నడిస్తే.. మీకు వాస్తవాలు తెలుస్తాయని హితవుపలికారు. మీ పాలనంతా వంకర టింకర రోడ్లు, అవినీతి తప్ప ఏముందన్నారు. అసలు మీరు వెయ్యి కోట్లతో చేసిన అభివద్ధి ఎక్కడుందో ఒక్కసారి చూపించాలన్నారు. 50 డివిజన్లలో ఎక్కడైనా ఒక్క పని చేశారా అని ప్రశ్నించారు. మరోసారి అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని హెచ్చరించారు. అభివృద్ధిపై చర్చకు వచ్చినా సిద్ధమే అన్నారు.

## గుండెపోటుతో న్యాయవాది రామశర్మ మృతి


న్యాయవాది రామశర్మ (పాతచిత్రం)

**ప్రజాశక్తి-గుత్తి**

బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది రామశర్మ (55) సోమవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న జిల్లా 6వ అదనపు న్యాయమూర్తి ఎం.శ్రీహరి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.కాశీ విశ్వనాథ ఆచారి, జూనియర్ సివిల్ జడ్జి బి.శ్వేత మంగళవారం రామశర్మ నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతాపం వ్యక్తం చేశారు.

## సంకల్పాన్ని నెరవేర్చుకోవాలి : విప్ కాలవ

**ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్**

ఉచిత వసతి, శిక్షణ కల్పించి నిపుణులైన ఫ్యాకల్టీలతో విజ్ఞానాన్ని అంతిస్తున్న తమ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుకుని తమ సంకల్పాన్ని నెరవేర్చుకోవాలని విప్ కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. 74 ఉడేగోళంలోని టెక్స్టైల్ పార్క్‌లో నిర్వహించిన డీఎస్సీ శిక్షణ అభ్యర్థులకు మంగళవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ మీరు తీసుకున్న ఈ శిక్షణతో ఉపయోగపడేలా సమాజానికి విజ్ఞానాన్ని పంచాలన్నారు. శిక్షణ పొందిన వారిలో సగానికి పైగా ప్రభుత్వ ఉద్యోగం సంపాదిస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణమూర్తి, రాజు, తదితరులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్ తీసుకున్న మహిళా అభ్యర్థులతో విప్ కాలవ శ్రీనివాసులు

## ప్రయివేటు పాఠశాలల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గంలో 'పురం' వాసులకు చోటు

**ప్రజాశక్తి-హిందూపురం**





రాష్ట్ర అన్ ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల యజమానుల నూతన కార్యవర్గంలో హిందూపురం ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఇద్దరు ప్రతినిధులకు చోటు దక్కింది. హిందూపురానికి చెందిన పాంచజన్య బ్రిలియంట్స్ఉన్నత పాఠశాల అధ్యక్షులు పిఎస్. పాంచజన్య శ్రీనివాసులును రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, వేణు విద్యావిహార్ పాఠశాల అధ్యక్షులు వేణుగోపాల్‌ను రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారు. ఇటీవల విజయవాడ కేవీఎల్ యూనివర్సిటీలో రాష్ట్ర అన్ ఎయిడెడ్ ప్రైవేటు యాజమాన్యాల నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ మేరకు పాంచజన్య శ్రీనివాసులు, వేణుగోపాల్‌కు రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పిస్తూ రాష్ట్ర ప్రతినిధులు ప్రకటించారు. హిందూపురానికి చెందిన వీరిద్దరూ రాష్ట్ర కమిటీకి ఎంపిక కావడం పట్ల ప్రయివేటు పాఠశాలల అసోసియేషన్‌జిల్లా అధ్యక్షులు ఎస్. రియాజ్, కార్యదర్శి గౌస్ బాషా, కోశాధికారి శ్రీకాంత్, ఎన్ఆర్‌జి ప్రసాద్, ముస్తఫా ఆలీ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు..

## శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**హిందూపురం** : విద్యార్థులు పోటీ ప్రపంచంలో శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ముందుకెళ్లాలని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప సూచించారు. విద్యార్థులు తయారు చేసే ప్రయోగ నమూనాలు సమాజశ్రేయస్సు కాంక్షించే విధంగా ఉండాలన్నారు. మంగళవారం హిందూపురం మండలంలోని ఎంజీఎం హైస్కూల్ లో మండల స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ఎంఇఒ గంగప్ప , హెచ్ఎం రమణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు తయారుచేసిన ప్రయోగ నమూనాలను ప్రదర్శించారు.

## ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

**ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్**

ఏ శాఖలో అయినా ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి మంచి పేరు సంపాదించడం పాటు పలువురికి ఉపయోగపడే వారిగా ఉండాలని వ్యవసాయ జిల్లా అధికారి వైవి సుబ్బారావు అన్నారు. వ్యవసాయ శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ సహాయకులు మహమ్మద్ గౌస్‌ని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుబ్బారావు మాట్లాడుతూ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తే ప్రజల మన్ననలను పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సనావుల్లా, వ్యవసాయ అధికారులు రవీంద్ర, పార్వతి, సూపరింటెండెంట్ ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే టిడిపి ధ్యేయం : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - మడకశిర**

నూతన సంవత్సరానికి ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని ఈ ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఎమ్మెల్యే, టిటిడి బోర్డ్ మెంబర్ ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ స్వామి తెలిపారు. మంగళవారం పట్టణంలోని కొత్త ఎస్సీ కాలనీ, అచ్చంపల్లి తండా, డి రామగిరి గ్రామాలలో నిర్వహించిన పింఛన్ల పంపిణీలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి పంటలో సస్యరక్షణ చర్యలు

**ప్రజాశక్తి-నంబులపూలకుంట**

మామిడి రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల ఉద్యాన అధికారి ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి పంట పూత దశలో ఉందన్నారు. ఇటీవల తుఫాను ప్రభావంతో వాతావరణ పరిస్థితులు భిన్నంగా మారాయని,ఈ సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## 'పది' మోడల్ పేపర్లు అందజేత

**ప్రజాశక్తి - కదిరి టౌన్**

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పది మోడల్ పేపర్లను నంబులపూలకుంట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతికి చెందిన 66 విద్యార్థులకు మంగళవారం అందజేశారు. దాత రాధా రాణమ్మ , ప్రసాద్ సహకారంతో వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, ఉపాధ్యాయులు రమణారెడ్డి ,రిజ్వానుల్లా ఖాన్, షఫీ, వరలక్ష్మి, వహీదా, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు దూరం

**ప్రజాశక్తి - మడకశిర రూరల్**

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరా రెడ్డి, మాజీ శాసనసభ్యులు కె. సుధాకర్ నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు ఆ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. మన్మోహన్‌సింగ్ మృతికి సంతాప దినాలను ప్రకటించిన నేపథ్యంలో నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు వారు చెప్పారు.

## పిహెచ్‌సిల తనిఖీ

**ప్రజాశక్తి-సోమందేపల్లి**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, పని విధానం, కాన్పుల గది, రక్త పరీక్ష గది, మందుల స్టోర్‌ను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్, సూపర్వైజర్ రవీంద్ర, వైద్య సిబ్బంది అనిల్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

**పెనుకొండ** :పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను శ్రీ సత్య సాయి జిల్లా వైద్య అధికారిణి ఫిరోజ్ బేగం మంగళవారం తనిఖీ చేశారు. హాజరు పుస్తకం, రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం వెంకటరెడ్డి పల్లి లోని సబ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. వైద్యులు సాయి సౌమ్య, సీనియర్ సహాయకులు బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ప్రజాశక్తి - చిలమత్తూరు**

మండల పరిధిలోని 44 వ నెంబరు జాతీయ రహదారి పైకొడికొండ చెక్‌పోస్టు వద్ద కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో మహిళ మృతిచెందింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న హిందూపురం పట్టణంలోని మేళాపురానికి చెందిన షానూ బేగం (50) అక్కడిక్కడే మృతి చెందింది. షానూబేగం తన భర్త షేక్ బాషా సాబ్ తో కలిసి సోమవారం శెట్టిపల్లిలో గల దర్గాకు వచ్చింది. మంగళవారం ఉదయమే హిందూపురానికి వెళ్లాలని ద్విచక్రవాహనంలో భర్తతో కలిసి బయలుదేరింది. కొడికొండ చెక్‌పోస్టు వద్దకు రాగానే రోడ్డు దాటే క్రమంలో వెనుక వైపు నుండి వేగంగా వచ్చిన కారు వీరి ద్విచక్రవాహన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో షానూ బేగం అక్కడిక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడ్డ ఆమె భర్తను 108 ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మునీర్ అహ్మద్ తెలిపారు.

# ప్రతి అర్జీదారునికి న్యాయం చేస్తాం

**ప్రజాశక్తి- నంబులపూలకుంట**

మండల పరిధిలోని మేకలచెరువు గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి అర్జీదారునికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీధర్, మండల సర్వేయర్ జిలాని, వీఆర్వో, వీఆర్ఏలు , గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

**గోరంట్ల** :భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తోందని తహశీల్దార్ మారుతీప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పూలేరు గ్రామంలో అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరేష్, నరసింహప్ప, శ్రీనివాసులు, చంద్రారెడ్డి, డిష్ శ్రీనివాసులు, డీలర్ గంగాధరప్ప, వెంకటరమణ, నాగిరెడ్డియాదవ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# టెండర్ల ప్రక్రియలో అన్యాయం

**ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్**

కస్తూరిబా పాఠశాలలకు పాలు, గుడ్లు, పౌష్టికాహారం సరఫరాలో సీనియార్టీ పేరుతో కొత్తవారికి టెండర్లు దక్కకుండా అధికారులు వైసిపి నాయకులకు కట్టబెట్టుతుండడం అన్యాయమని మక్బుల్‌బాషా అనే టిడిపి కార్యకర్త విమర్శించారు. మంగళవారం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ముందే కోఆర్డినేటర్ సంపూర్ణతో ఆయన వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైసిపి అధికారంలో ఉన్నప్పుడు టెండర్లు ఆ పార్టీ వారే దక్కించుకున్నారన్నారు. అధికారం మారిన సీనియార్టీ పేరుతో కొత్తవారు బయటకి వెళ్లమని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అవకాశం ఇవ్వకపోతే సీనియార్టీ ఎలా వస్తుందన్నారు. ఈ మాత్రం దానికి టెండర్ల ప్రకటన ఎందుకు ప్రకటించారని ప్రశ్నించారు. 16 మంది టెండర్లు వేస్తే కొత్తగా టెండర్ వేసిన వారిని బయటికి పంపారన్నారు. కొందరు అధికారులు టిడిపి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఈ టెండరును రద్దు చేసి ఆర్డీటి లేదా మహిళా సంఘాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మంత్రి లోకేష్, ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

## జిల్లాలో 95.13 శాతం పింఛన్ల పంపిణీ

**ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్**

జిల్లావ్యాప్తంగా మంగళవారం 95.13 శాతం పింఛన్ల పంపిణీ జరిగిందని డిఆర్‌డిఎ పీడీ నరసయ్య తెలిపారు. జిల్లాలో 2,646,29 మంది పింఛనుదారులకు రూ. 14.46 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మొదటి రోజు 2,51,745 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి బుధవారం లోపు పంపిణీ చేస్తామని చెప్పారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - కదిరి టౌన్**

శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతులమీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. గతంలో కంటే వైభవంగా ఈసారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్చకులతో పాటు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్**

మున్సిపాలిటీ పరిధిలోని వివిధ రకాలైన సేవలు అందించే వారి కోసం చేపట్టిన నైపుణ్య అభివృద్ధి శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కమిషనర్ బి. ప్రహ్లాద తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణకు అర్హులు జనవరి 1 నుంచి 5 వరకు మెప్మా సంస్థలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషన్లు, ఏసీ రిపేర్లు, గీజర్, టీవీ రిపేర్లు, వాషింగ్ మిషన్ రిపేరీ, బ్యూటిషన్ తదితర రంగాల్లో నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాస్ కార్డు జిరాక్స్ దరఖాస్తులకు జత చేయాలన్నారు.

## ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - వరిగి**

మండల కేంద్రంలో మంగళవారం టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి సమక్షంలో ప్రజాశక్తి 2025 క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిక్కచ్చిగా ప్రజలకు వార్తల రూపంలో తెలియజేస్తున్న ప్రజాశక్తి దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ, లక్ష్మణరావు, హనుమయ్య, డిఎన్ఎన్ శ్రీనివాసులు, చౌడప్ప, ప్రవీణ్ రెడ్డి, కంకర శ్రీనివాసులు, పాల్యం చంద్రశేఖర్, స్థానిక డీలర్లు పాల్గొన్నారు.

## డ్రైయినేజీ పనులు చేపట్టాలని సిపిఎం వినతి

**ప్రజాశక్తి-పెనుకొండ**

పట్టణంలో చేపట్టిన డ్రయినేజీ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు వారు మంగళవారం స్థానిక మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణం కొత్తపేటలో చేపట్టిన డ్రయినేజీ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారన్నారు. స్థానిక ప్రజలు సమస్య ఎదుర్కొంటున్నారని పశువులు, వృద్ధులు, పిల్లలు, వాహనదారులు ఆ డ్రైనేజీలో పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి డ్రయినేజీ మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నగర పంచాయతీ మేనేజరు జి నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరి, బాబావలి, మహబూబ్ బాషా, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డు గడువు పొడగింపు

**ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల ఆఖరి 31 తో ముగుస్తున్న నేపథ్యంలో మరో రెండు నెలలు పొడిగిస్తున్నట్లు పౌర సంబంధాల శాఖ సంచాలకులు, హిమాన్షు శుక్లా తెలిపారు. మంగళవారం ఆయన జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారికి తగిన ఉత్తర్వులు జారీ చేశారు. 2024 డిసెంబర్ 31 వరకు అక్రిడేషన్ కార్డులు కలిగి పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే 2025 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. 2025 కు కొత్త కార్డులు మంజూరు చేసే వరకు ప్రస్తుతానికి రెండు నెలలు పొడిగింపు జరుగుతోందని, పాత్రికేయులు ఈ విషయం గమనించి తమ కార్డులు పొడిగించుకోవచ్చని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## పేదల ఆరోగ్యానికి పెద్దపీట : విప్

**రాయదుర్గం :** రాష్ట్రంలో పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. పలువురు బాధితులకు సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం రాయదుర్గంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల చికిత్స, ఆపరేషన్లు చేయించుకున్న ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు.

# కంది పంటను పరిశీలించిన మంత్రి కేశవ్

**ప్రజాశక్తి-ఉరవకొండ టౌన్**

వజ్రకరూరు మండలం రూపానాయక్ తండా (వెంకటాంపల్లి పెద్ద తండా) వద్ద సాగు చేసిన కంది పంటను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం పరిశీలించారు. రూపానాయక్ తండా నుంచి ఉరవకొండ వెళుతూ దారిలో కంది పంటను పరిశీలించి రైతులతో మంత్రి ముచ్చటించారు. ఎన్ని ఎకరాల్లో పంట వేశారు.. పంట దిగుబడి బాగా వచ్చిందా.. ప్రస్తుతం పంటల పరిస్థితి ఎలా ఉంది..? తదితర వివరాలను మంత్రి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


కంది పంటను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న మంత్రి కేశవ్

# గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

**ప్రజాశక్తి - బత్తలపల్లి**

గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని ఎంపిపి బగ్గిరి త్రివేణి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి బగ్గిరి త్రివేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి ఎవరు వచ్చినా ప్రజలకు మంచి చేయాలనే తపనే ఉంటుందని, అందులో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి మండలాన్ని అభివృద్ధి పరచడానికి ఒకరినొకరు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. రాజకీయ పార్టీల నేతలు ఎవరైనా ఏదైనా సమస్య తీసుకువచ్చినా అందులో ఉన్న సమస్యను వారికి వివరించేలా చూడాలన్నారు. దంపెట్ల సర్పంచు చల్లా కరుణాకర్ నాయుడు మాట్లాడుతూ గత సర్వసభ్య సమావేశాల్లో అడిగి ప్రశ్నలకే సమాధానం లేదని, సమాధానాలు రాని సమావేశాలు ఎందుకు నిర్వహించాలని నిలదీశారు. గ్రామాల్లో మహిళా సంఘాల సమావేశాలను పార్టీ నాయకుల ఇళ్లల్లో కాకుండా ఏదైనా ప్రభుత్వ భవనంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యానిమేటర్లు మాత్రమే సంఘాల గురించి చూడాలని, వారి భర్తలు కాదని అన్నారు. వీటిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సమస్యలపైన ప్రతి ఒక్కరూ మాట్లాడాలని ఉంటుందని ఆ శాఖకు సంబంధించిన అధికారులు సమావేశాలకే రావడం లేదని, వారిపైన చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్‌కు నివేదికను పంపాలని ఎంపిడివో నరసింహానాయుడును సభ్యులు కోరారు. వీరితోపాటు సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. ఎంపిడివో మాట్లాడుతూ వచ్చే సమావేశానికి ఆయా శాఖల అధికారులు తను శాఖల ప్రగతిని ప్రజా ప్రతినిధులకు ముందుగానే అందజేయాలని వివరించారు. ఈ సమావేశంలో శాశ్విత అహ్వానితుడు గుర్రం శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపి సాకే పార్వతి, ఏడీ శ్రీనివాసులు, ఏడీఎం సుదర్శన్ రాజు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి. ఏపీవో అదెప్పు, హౌసింగ్ ఏఈ కాశీవిశ్వనాథ్, ఓబిరెడ్డి, ఏఎస్ఒ చార్టర్ లక్ష్మీనరసింహశర్మ, ఎంఇఒ చాముండేశ్వరి, ట్రాన్స్‌కో ఏఈ శివయ్య, పశువైద్యాధికారి గుర్నాదరెడ్డి, ఐసిడీఎస్ సూపర్వైజర్లుతో పాటు సర్పంచులు సానే జయచంద్రారెడ్డి, అక్కిం కాళమ్మ, బండి సరస్వతి, చల్లా కరుణాకర్‌నాయుడు, మొర్రెడ్డిగారి శారదమ్మ, ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అటకెక్కిన పశువుల మొబైల్ ఆసుపత్రి సేవలు

**ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్**

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పశువుల మొబైల్ ఆసుపత్రి సేవలు ప్రస్తుతం దుర్వినియోగం చేస్తున్నారని పలువురు వాపోయారు. మంగళవారం పుట్టపర్తిలో లక్ష్మీనారాయణ, మాలతి అనే పాడి రైతులు తమ ఆవుకు కాలు విరగడంతో సంబంధిత సిబ్బందికి ఫోన్ చేయగా డ్రైవర్ అందుబాటులో లేదని మీ ఇంటి వద్దకు వచ్చి మొబైల్ సేవలు అందించలేమని పశువైద్య సిబ్బంది తెలిపారని వాపోయారు. ఆవును ఆసుపత్రికి మోసుకొస్తే ఇక్కడైతే వైద్యం అందిస్తామని చెప్పడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశారు. నడవలేని పాడి ఆవును ఏ విధంగా ఆసుపత్రికి మోసుకెళ్లాలంటూ మండిపడ్డారు. పుట్టపర్తి మండలంలో ఎక్కడ కూడా పశువులకు మొబైల్ ఆసుపత్రి సేవలు అందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్న ఆవు


సమావేశంలో పాల్గొన్న అధికారులు, మహిళలు

## పిఎం అజయ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్**

పిఎం అజయ్ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ కోరారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రధానమంత్రి అను సుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం (పీఎం అజయ్) ప్రణాళిక అమలుపై లబ్ధిదారుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరికృష్ణతో పాటు డిపిఎంఎల్ హెచ్ రామ్మోహన్, రామిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పీఎం అజయ్ పథకం ద్వారా ఎస్సీ మహిళా సంఘాల లబ్ధిదారులకు వడ్డీ లేని రుణం కనిష్ట పరిమితి లక్ష రూపాయల నుండి గరిష్ట పరిమితి మూడు లక్షల వరకు 50వేల సబ్సిడీతో పొందవచ్చునని అన్నారు. సొంతంగా జీవనాధారం చేసుకోవడానికి కావలసిన మెలకువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అనసూయ, రిసోర్స్ పర్సన్ ఆంజనేయులు, డిఆర్‌డిఎ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలని వినతి

**ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్**

ఎన్నో ఏళ్లుగా గుర్తింపు లేక నిరుపేదలుగా జీవిస్తున్న బేడ బుడగ జంగం కులస్తులను ఎస్సీల్లో చేర్చాలని కొత్తచెరువు, ధర్మవరానికి చెందిన బేడ బుడగ జంగం సంక్షేమసంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ కుల ఎబిసిడి వర్గీకరణలో బేడ బుడగ జంగం కులస్తులను ఎస్సీ – బి కేటగిరిలో చేర్చాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం, కొత్తచెరువుకు చెందిన బేడబుడగ జంగం కులస్తులు అంజి, యోనా, బాలకుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## నిబంధనలు పాటించాలి

**ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్**

శ్రీ సత్య సాయి జిల్లా ప్రజలకు, పోలీస్ కుటుంబాలు , మీడియా మిత్రులకు ,అన్ని వర్గాల ప్రజలకు జిల్లా ఎస్పీ వి.రత్న 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న వేళ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎస్పీ కోరారు. నూతన సంవత్సర వేడుకల్లో పోలీసుల నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఎవరూ వాహనాలు నడపరాదని హెచ్చరించారు.

**లేపాక్షి :** మండల కేంద్రం లోని దుర్గ వీరభద్ర పాపానేశ్వర్ల నంది విగ్రహం చూడటానికి వచ్చే భక్తులకు ఆలయ ఛైర్మన్ రమానందన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎంపిపి మృతి

**ప్రజాశక్తి - మడకశిర రూరల్**

మడకశిర మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గోపాల్ మతి చెందారు విషయం తెలుసుకున్న . మాజీ శాసనసభ్యులు ఈరన్న, మాజీ ఎంపిపి అశ్వత్థామప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, తెలుగుదేశం పార్టీ మడకశిర మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు నరసి గౌడు, రమేష్, నాగరాజు తదితరులు గోపాల్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు ర్పించారు.

## పలు గ్రామాల్లో తాగునీటి సమస్య

**ప్రజాశక్తి - రొద్దం**

కేబుల్ నెట్‌వర్క్ పనులతో మండలంలోని పలు గ్రామాల్లో నీటి సమస్య నెలకొంది. గత ఆరు నెలలుగా మండల కేంద్రంలోని పెనుగొండ పావుగడ ప్రధాన రహదారిలో కర్ణాటక వార్డు సమీపం నుంచి పెనుగొండ వరకు కేబుల్ నెట్‌వర్క్ పనులు జరుగుతున్నాయి. ఆ పనులతో ఆయా గ్రామాల్లో రోడ్డు పై గోతులు సమస్య, నీటి సమస్య, రోడ్లపై నీటి నిల్వ సమస్యలు నెలకొంటున్నాయి. ఇందులో భాగంగా రొద్దం వైన్సార్ సర్కిల్ నందు రోడ్డుపై నీరు నిలబడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా తురకలపట్నం గ్రామంలో రోడ్డుపై నీరు ప్రవహిస్తోంది. అదే విధంగా గ్రామంలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొంది. చింతతోపు వద్ద పెద్ద పెద్ద కాలువలు తీయడంతో అందులో నీరు నిల్వ ఏర్పడి బావులను తలపిస్తున్నాయి.

విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై

## 7 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ

- ఎస్‌పిడిసిఎల్ ఛైర్మన్

**ప్రజాశక్తి - తిరుపతి సిటీ**

విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై జనవరి ఏడు నుంచి ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఎస్‌పిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏడు, ఎనిమిది, పది తేదీల్లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఏడు, ఎనిమిది తేదీల్లో విజయవాడలోని 'ఎ' కన్వెన్షన్ సెంటర్‌లో, పదిన కర్నూలులోని రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని తెలిపారు. మూడు రోజుల్లోనూ ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నేరుగానూ, తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4.30 వరకూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వినియోగదారులు, అభ్యంతరదారులు తమ సూచనలు, అభ్యంతరాలను వెల్లడించవచ్చని పేర్కొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం


సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, గ్రామస్తులు

**ప్రజాశక్తి - బత్తలపల్లి**

ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే గుర్తింపు లభిస్తుందని ట్రాన్స్‌కో ఏఈ శివయ్య, ఏడీఈ నరసింహారెడ్డి అన్నారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎల్ఎం కప్పల నారాయణస్వామి ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎఈ శివయ్యతో పాటు ఏడీఈ నరసింహారెడ్డి, 1104 యూనియన్ నాయకులు జీటీ శ్రీనివాసులు, రవీంద్రరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్‌కోలో విధులు అంటే కత్తి మీద సాములాంటిదని అన్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయన్నారు. బత్తలపల్లిలో ఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్న నారాయణస్వామి ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించారని కొనియాడారు. అనంతరం నారాయణస్వామిని దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల్యవంతం మాజీ సర్పంచు కప్పల హేమలత, గ్రామస్తులు, ట్రాన్స్‌కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యకాసం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - బత్తలపల్లి**

మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం 2025 నూతన క్యాలెండర్‌ను సిపిఐ నాయకులు, అధికారులు ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గం మధు, చేనేత ,చేతి వత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, మండల వ్యవసాయ శాఖ అధికారి ఓబిరెడ్డి, ఎఎస్ఒ లక్ష్మీ నరసింహ శర్మలు హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుళ్లాయప్ప, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, మండల కార్యదర్శి బండల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సన్న పెద్దన్న, కార్యదర్శి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## కుల సర్వే అభ్యంతరాల గడువు జనవరి7 వరకు పొడిగింపు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

కుల సర్వే (షెడ్యూల్డ్ కులాలు) వివరాలపై అభ్యంతరాలను స్వీకరించడానికి ఈనెల31చివరి తేదీ కాగా, గడువును జనవరి 7వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని సాంఘిక సంక్షేమ శాఖ పేర్కొంది. తుది జాబితా జనవరి 10న ప్రకటించాల్సి ఉండగా, ఆ తేదీని జనవరి 17కు మార్చాలని నిర్ణయించినట్లు ఆ శాఖ తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది.